అభివృద్ధి పథంలో మార్కెట్ యార్డు

- నిర్మాణంలో ఉన్న 31 వ్యాపార సముదాయ మడిగెలు
- నార్కట్‌పల్లి మండలం తిరుమలగిరిలో సబ్ మార్కెట్ యార్డు మంజూరు
- చిట్యాల మార్కెట్‌కు పెరగనున్న ఆదాయం


చిట్యాలలో నిర్మాణంలో ఉన్న మడిగెలు

చిట్యాల : రైతుల అవసరాలు తీర్చడంతోపాటు వ్యవసాయ మార్కెట్‌కు శాశ్వత ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాలను నిర్మిస్తున్నారు. అంతేకాకుండా చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న నార్కట్‌పల్లి మండల రైతుల ఇబ్బందులు తీర్చేందుకు సబ్ మార్కెట్ యార్డు సైతం నిర్మించనున్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతుల కల తీరనుంది.

కోటి పదహారు లక్షలతో..

చిట్యాల వ్యవసాయ మార్కెట్‌కు శాశ్వత ఆదాయ వనరులను పెంచేందుకు వ్యవసాయ మార్కెట్‌కు చెందిన భువనగిరి రోడ్డు వెంట గల స్థలంలో మడిగెలను నిర్మించేందుకు తీర్మానం చేశారు. మార్కెట్‌కు చెందిన నిధులు కోటి యాభై ఒక్క లక్షల రూపాయలతో మడిగెల నిర్మాణం చేపట్టేందుకు టెండర్ వేయగా.. కోటి పదహారు లక్షలతో మడిగెలను నిర్మించేందుకు కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నారు. రెండు నెలల క్రితం పనులను ప్రారంభించారు. 31 వ్యాపార సముదాయ మడిగెలను రెండు అంతస్తుల్లో నిర్మించనున్నారు. ఇప్పటికే ఈ మడిగెలకు సంబంధించి స్లాబ్ వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అంతేకాకుండా రైతుల విశ్రాంతి భవనం, డైనింగ్ హాల్, ఆర్వో వాటర్ ప్లాంట్, మార్కెట్ లోపల సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. మరో రెండు మూడు నెలల్లో పనులు పూర్తి కానున్నాయి. అంతేకాకుండా మరో పది లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ మార్కెట్‌కు ప్రస్తుతం ఉన్న ప్రహరీ ఎత్తును పెంచనున్నారు. దీంతో రైతులకు వసతులతో పాటు, మార్కెట్‌కు ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉంది.

తిరుమలగిరిలో సబ్ మార్కెట్ యార్డు..

చిట్యాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోనే నార్కట్‌పల్లి మండలంలోని గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల రైతులు సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని ఏళ్లుగా కోరుతున్నారు. ఈ మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర శివారు గ్రామం తిరుమలగిరిలో సబ్ మార్కెట్ యార్డు మంజూరైంది. ఈ సబ్ మార్కెట్‌ను నాలుగు ఎకరాల పది గుంటల స్థలంలో నిర్మించనున్నారు. ఇప్పటికే సబ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా టెండర్ ప్రక్రియ సైతం పూర్తయ్యింది. ఈ నిధులతో సబ్ మార్కెట్ యార్డులో వ్యవసాయ కార్యాలయంతో పాటు రెండు షెడ్లు, సీసీ ప్లాట్ ఫాం, ప్రహరీ నిర్మాణాలు, రైతుల విశ్రాంతి భవనం నిర్మించనున్నారు. మరికొద్ది రోజుల్లో సబ్ యార్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకుగాను అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం



చిట్యాల వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం. మార్కెట్‌కు శాశ్వత ఆదాయం పెంచేందుకు మార్కెట్ స్థలంలో 31 మడిగెల నిర్మాణం జరుగుతోంది. నార్కట్‌పల్లి మండలం తిరులమలగిరిలో సబ్ మార్కెట్ యార్డు మంజూరైంది. సబ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి టెండర్ పనులు పూర్తయ్యాయి.

–జడల ఆదిమల్లయ్య యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చిట్యాల

దేశానికి ఆదర్శంగా కేసీఆర్ పాలన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : సీఎం కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి గ్రామంలో కోటి రూపాయలకు పైగా నిధులు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. స్థానిక సర్పంచ్ బచ్చు జానకిరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, పలు గ్రామాల సర్పంచులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, జాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ తండు రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, రాచకొండ సైదులు, బంటు మహేందర్, కొండ సైదులు, దాసరి సుధాకర్, ఊర యాదగిరి, యూసుఫ్ అలీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, బొజ్జ అరవింద్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


కట్టంగూర్ : ఎంపీడీఓకు మొక్కను అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు


మర్రిగూడ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జేపీఎస్‌లు

కట్టంగూర్ : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి ఎంపీడీఓ సునిత, జెడ్పీటీసీ తరాల బలరాములుకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అథర్ ఫర్వేజ్, ఎంపీటీసీ భవాని, బీరెల్లి ప్రసాద్, జీపీ కార్యదర్శులు వి.అశోక్, జి.శివ, రవీందర్, సంతోష్, సురేష్, వెంకటేష్, ఉపేందర్, సైదులు, తన్వి, సుష్మ, సంధ్య, కల్పన ఉన్నారు.

నార్కట్‌పల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయనున్నట్లు కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ సత్యనారాయణ, పీఆర్ ఏఈ మోహన్, కార్యదర్శులు నరేష్ ఉన్నారు.

మర్రిగూడ : జూనియర్ పంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడంతో మండల కేంద్రంలో జేపీఎస్‌లు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు షాకీర్, లక్ష్మీ, వెంకన్న, లింగస్వామి, మౌనిక, బాబు, ఉమాదేవి, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై చిట్యాల మండలంలోని కార్యదర్శులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పంచాయతీ కార్యదర్శులు గోలి మల్లేష్, ఉప్పునూతల నర్సింహ, లింగస్వామి, హరికృష్ణ, మాధవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గౌతమ్, సుధాకర్, శారద, వైష్ణవి, మౌనిక, వెంకన్నలు కృతజ్ఞతలు తెలిపారు.

క్లుప్తంగా

గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతి

నల్లగొండ టూటౌన్ : స్కూల్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న సీఆర్‌పీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సీఆర్‌పీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యాశాఖలో చేపట్టే ఉద్యోగాల నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్ ఉన్నారు.

రాజ్యాంగ గ్రంథాలను ఉచితంగా అందజేయాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

చండూరు : భారత రాజ్యాంగ గ్రంథాలను ప్రతి ఒక్కరికి ఉచితంగా అందజేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్‌పీ) ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు అర్చనారెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో శ్రీను, సుమన్, రాజేష్, మహేష్, శంకర్, వెంకటేష్, శంకర్, రాజ్‌కుమార్, స్వామి, జయరాజ్ పాల్గొన్నారు

'కంటి వెలుగు' ప్రారంభం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

కనగల్ : మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదిమళ్ల లింగయ్య, ఉప సర్పంచ్ పద్మ, పాండురంగారావు, ఆంజనేయులు, శివ, వెంకటయ్య, బొమ్మపాల గణేశ్, డాక్టర్ చేతన, వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్

మునుగోడు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవంలో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు కోఆప్షన్ సభ్యుడు పాలకూరి నర్సింహ గౌడ్, బొడ్డు నాగరాజు గౌడ్, వీరమళ్ల నర్సింహ గౌడ్, తోట నర్సింహాచారి, ఈదులకంటి కైలాస్ గౌడ్, జాజుల సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి ఇంజనీర్ల పాలాభిషేకం

నల్లగొండ : పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను రీ ఆర్గనైజ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్స్ అసోసియేషన్, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పంచాయతీరాజ్ ఎస్ఈ జీజేవీఎస్ ప్రకాష్, అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘుపతి, కార్యదర్శి నరేష్, డిప్లమా అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. నాగయ్య, సుబ్బారావు, లింగారెడ్డి, శ్రీనివాస్, రమేష్, దీపిక, రవికుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, పంతులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలగిరిలో ధర్నా

నల్లగొండ టూటౌన్ : తుంగతుర్తి నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో జరిగిన అక్రమాలపై బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్. షర్మిల హాజరవుతున్నట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు పర్వతం వేణు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

లబ్ధిదారులకు అవగాహన

నార్కట్‌పల్లి : గొర్రెల పంపిణీ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గొర్రెల పంపిణీ లబ్ధిదాలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, సర్పంచ్ స్రవంతి, ఎంపీటీసీ పావని శ్రీధర్, ఎంపీడీఓ యాదగిరి, డాక్టర్ రవినాయక్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో లైట్ మోటార్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జూపల్లి శ్రీశైలం, అధ్యక్షుడిగా అవుశెట్టి నర్సింహ, ఉపాధ్యక్షుడిగా పెద్దగోని రమేష్, ప్రధాన కార్యదర్శిగా వర్కాల రాము, సహాయ కార్యదర్శిగా అంతటి నరేష్, కోశాధికారిగా కేతరాజు వెంకటేశం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వీఓఏల వినతి

చిట్యాల : బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నిర్వహించే తన జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళుతూ మంగళవారం చిట్యాలలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాసేపు ఆగారు. ఈ సందర్భంగా వీఓఏలు ఎంపీని కలిసి తమ సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అంతకుముందు వీఓఏలు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, వీఓఏలు ఏదుళ్ళ లక్ష్మీ, గుడిసె సువర్ణ, సుమలత, కవిత, అనురాధ, పద్మ పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

చండూరు : పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మాల్గ యాదయ్య కోరారు. మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు నారపాక అంజి మాదిగతో కలిసి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ నియోజకవర్గ కార్యదర్శి ఆడపు శంకర్, పొట్టిపాక శ్రీనివాస్, స్వామి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న ఎంపీపీ

నాంపల్లి : ఎంపీడీఓ కార్యాలయ అటెండర్ నాంపల్లి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మంగళవారం సత్తయ్య కుటుంబాన్ని ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట ఎంపీడీఓ శేషుకుమార్, కర్నె యాదయ్య, గౌరీ కిరణ్, గంజి సంజీవ ఉన్నారు.

శాలిగౌరారం తొలి ఎంపీపీ మృతి


యశోదమ్మ (ఫైల్)

శాలిగౌరారం : శాలిగౌరారం తొలి ఎంపీపీ మండలంలోని మనిమద్దె గ్రామానికి చెందిన తీపిరెడ్డి యశోదమ్మ(85) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో మంగళవారం మృతిచెందారు. సమితి వ్యవస్థ రద్దయిన తర్వాత ఏర్పడిన శాలిగౌరారం మండల తొలి ఎంపీపీగా యశోదమ్మ 1987 నుంచి 1992 వరకు పనిచేశారు. మొదటి నుంచి యశోదమ్మ కుటుంబం సీపీఐ(ఎం) పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ వస్తుంది. యశోదమ్మ భర్త తీపిరెడ్డి సీతారాంరెడ్డి మండలంలో కమ్యూనిస్టు నాయకుడిగా పేరుగాంచారు. యశోదమ్మ మృతికి సంతాపంగా ఆమె చిత్రపటానికి సీపీఎం నాయకులు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

ఈదురు గాలులు.. వడగళ్ల వర్షం


మునుగోడు : మునుగోడు-నల్లగొండ రోడ్డుపై కూలిపోయిన చెట్టు


మర్రిగూడ : లెంకలపల్లిలో కురుస్తున్న వడగళ్ల వర్షం

మునుగోడు : మండల వ్యాప్తంగా మంగళవారం మధ్యాహ్నం వీచిన ఈదురు గాలులకు పలు చెట్లు కూలిపోయాయి. పలువురి ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. నల్లగొండ-మునుగోడు ప్రధాన రోడ్డుపై జమస్థాన్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపోవడంతో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

మర్రిగూడలో వడగళ్ల వర్షం

మర్రిగూడ : లెంకలపల్లి, సరంపేటతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న కూరగాయల పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. లెంకలపల్లిలోని ఎస్సీ కాలనీలో ఈదురు గాలులకు చెట్టు విరిగి పడడంతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ధ్వంసమైంది.


మర్రిగూడ : ధ్వంసమైన ముత్యాలమ్మ ఆలయం

28నుంచి రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల, తదితరులు

కనగల్ : దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 28 నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఆయన నివాసం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. 28న నిత్యపూజాలు, 29న ఎదుర్కోళ్ల మహోత్సవం, 30న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 21వ వార్షిక కల్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, 31న 108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, సాయంత్రం బోనాలు జూన్ 1న అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు అల్లుబెల్లి నర్సింహారెడ్డి, నకిరేకంటి సైదులు, చనగాని రామచంద్రు ఆలయ మాజీ చైర్మన్లు నల్లబోతు యాదగిరి, చనగాని యాదగిరిగౌడ్, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, మహేష్ సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

ధాన్యం దిగుమతి త్వరగా చేసుకోవాలి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల


వివరాలు తెలుసుకుంటున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

నల్లగొండ టూటౌన్ : మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి త్వరగా చేసుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పానగల్ సమీపంలోని రామ్ లక్ష్మణ్ రైస్ మిల్లును ఎమ్మెల్యే సందర్శించారు. మిల్లు వద్ద 100 కు పైగా లారీలు దిగుమతి కాకుండా నిలిచిపోవడంతో వెంటనే కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయారు. ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకునే చూడాలని అధికారులను కోరారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, పజ్జూరు సర్పంచ్ ఎస్‌కె. మొయిజ్, సివిల్ సప్లయ్ అధికారులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

చండూరు(గట్టుప్పల) : ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. గట్టుప్పల మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డీఎస్‌ఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటా వేసిన ధాన్యం వెంటనే ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు, ఈదురు గాలులు వచ్చే సూచనలు ఉన్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట డీటీసీఎస్ విజయ, రైతులు ఉన్నారు.

వీఓఏల అరెస్టుపై సీఐటీయూ నిరసన


నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ టౌన్ : సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న వీఓఏలను అరెస్టు చేయడంపై మంగళవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద సీఐటీయూ నాయకులు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ వీఓఏలపై లాఠీచార్జ్ చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. 37 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. వీఓఏల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాగర్ల యాదయ్య, సైదాచారి, కత్తుల యాదయ్య, వేముల వెంకన్న, యాదగిరిరెడ్డి, శంకర్, కృష్ణయ్య, చంద్రం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు

మాడుగులపల్లి : వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి హెచ్చరించారు. మంగళవారం నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై పరిమితికి మించి(18 మంది) ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. అదే సమయంలో నల్లగొండ నుంచి మిర్యాలగూడ వెళ్తున్న డీఎస్పీ వెంకటగిరి తన వాహనాన్ని నిలిపి ఆటో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకూ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పొందుగుల వద్ద జరిగిన ఆటో ప్రమాదం జరిగిన తీరును గుర్తు చేశారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిబంధనలు పాటించాలని సూచించారు. రాంగ్‌రూట్లో అతివేగంగా టిప్పర్లను నడిపిన ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

ట్రిపుల్‌ఆర్ పై ప్రజలకు అవగాహన


నల్లగొండలో మున్సిపల్ సిబ్బందికి పాత వస్తువులు అందజేస్తున్న స్థానికులు


చిట్యాల : ట్రిపుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం శాంతినగర్‌లో 6, 23వ వార్డు ప్రజలకు ప్లాస్టిక్ వినియోగంపై మెప్మా సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ 2.0 లో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్) సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తడి, పొడి చెత్త, పాత దుస్తులను సిబ్బందికి అందించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు, బుక్స్, చిత్తు కాగితాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ నర్సింహ, మెప్మా ఆర్పీలు ఆవుల గీత, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ సెంటర్ ప్రారంభం

చిట్యాల : మున్సిపాలిటీలోని వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి కోరారు. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన ట్రిపుల్ ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ సెంటర్లను చిట్యాల, శివనేనిగూడెం, వెంకటాపురంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రిపుల్ ఆర్ సెంటర్లలో నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు, దుస్తులు, బొమ్మలు, పాస్టిక్ వస్తువులను నిల్వ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణారెడ్డి

మునుగోడు : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గంగోరిగూడెంకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకే ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యేళ్ల అమరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, మహేందర్ రెడ్డి, కోటి లింగం, జనగాం సతీష్, గోపగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న దైద రవీందర్

చిట్యాల : భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్లు గోదుమగడ్డ పద్మజలంధర్‌రెడ్డి, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు. అదే విధంగా గుండ్రాంపల్లి గ్రామ శివారులో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం వెలిమినేడు శివారులోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దైద రవీందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీకి కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, ఆవుల యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు


చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు